# ప్రేమ పరీక్ష

చిన్నప్పటినుంచీ నాకు పిట్టలంటే చాలా ప్రేమ. పిట్టలతో ఆడుకోవాలనేనా భ్రాంతి ఎక్కువ. చిన్ని చిన్ని పిచ్చుకలు ఎలా తల త్రిప్పితే ఆలా నేనుకూడా తల త్రిప్పే వాణ్ణి. అవి యికిలిస్తే యికిలించడం, సకిలిస్తే సకిలించడం, "కో" యని కూస్తే ఆ కూత సరిగా కూయడం తోనే చిన్నప్పటినుంచి నా హృదయం పెరిగింది. తెల్లారగట్ట నిద్దుర మానేసి కోయిలతో ప్రణయ కోపాలు నాకు. మా యిద్దరి హృదయాలను ఏ గొప్ప శక్తి కలపేదో, మా యిద్దరి హృదయాల నుంచీ ఏ మహత్తర వాహిని ప్రవహించేదో, మా కోపాలు చల్లారేవి. అదీ 'కుహూ' అనేది, నేనూ "కుహూ" అనేవాణ్ణి. అంత తెల్లవారేది. "ఏవిటిరా అది పిచ్చి పిల్లాడా!" అని మా అమ్మ అనే వరకు నాకేమీ తెలిసేదే కాదు.

౨

మా జామి చెట్టుమీద పళ్లు నేనెప్పుడు తినలేదు గదా! చిలకలకే వదలి పెట్టేసే వాణ్ణి. ఎవరైనా చెట్టెక్కితే కొట్టే వాణ్ణి కూడాను. ఆ చెట్టు క్రింద కూర్చునే వాణ్ణి—నా ముద్దు చిలుకల్ని చూస్తూను. అదేవిటో వాటికి నా హృదయం తెలుసును కాబోలు నా వైపే చూస్తూ తినేవి. నాకు కూడా ఒక్కొక్కటి పారేస్తుంటే నేనుకూడా వాటితోబాటు ఆనందంతో తినేవాణ్ణి జామపళ్లు. 'ఒక పిట్టను పెంచుకోరాదా' అనేవారు చాలామంది, నా పిట్టల వ్యామోహం జూచి. కాని నాకా మాట వినేసరికి గుండె పగిలి నట్టయేది. వాటి మనస్సు కష్టపెట్టడం నాకు యిష్టముండేది కాదు. అదీ గాక, నా తల్లి దండ్రులు వాటిని 'పంజరంలో పెట్టి చంపుతావా?' అనే వారు కూడాను. ఆనందంతో విహరించే చిలుకల్ని తీసుకొచ్చి నా చేతుల్లో బంధిస్తే దాని మనస్సెంత నొచ్చుకుంటుందో. నేను కోరిన ఆనందాన్నది నాకు చేకూర్చదేమో! అది అప్పుడు కూస్తే నా హృదయం కూడా ఒక్క శృతిలో పాడకుండా ఏడిస్తేయింకా నా జీవితం వ్యర్థం కదూ. అందుచేత నేనెప్పుడూ పెంచడానికి ఒప్పుకునే వాణ్ణి కాదు.

౩

రెండు చిలుకలూ చేరి ముక్కూ ముక్కూ జేర్చి ముద్దుపెట్టుకునే సమయంలో, రామ రామ! మనం చూడొచ్చా? అని కళ్లు మూసుకొనే వాణ్ణి. అవి ఏమి చెప్పుకుంటున్నారో తెలియలేదని నాకు యీర్ష్య జనించేది. కాని హృదయం ఎగిరి గంతులువేసేది. అవి ఏమి చెప్పుకుంటున్నారోఅనే కుతూహలంతో, నామనస్సులో నే నే చెప్పుకునేవాణ్ణి. ఏవిటో టక్కున సరి పోయేది కాబోలు నా భావాలకీ వాటి భావాలకీని, కిలకిలమంటూ ఒక ప్రపంచాన్ని సృష్టించేవి ఎగిరి పోకుండానే. ఇది నేను కళ్ళు తెరవడానికి యివ్వబడ్డ సంజ్ఞ అనుకొని కళ్లుతెరచి చూచేవాణ్ణి. అబ్బా! నిజంగా చూచేసరికి ఏంచెప్పను నా ఆనందం! నేను వాట్ల హృదయంలో లీనమై పోయేవాణ్ణి కాబోలు. ఒక చిలుక నాప్రక్కకు వచ్చినట్టు, నేను కూడా ఆ ఎర్రముక్కును ముద్దు పెట్టుకున్నట్టు, ఏవో వింత సుఖాంత విచారాంత జీవిత చర్చలు చేసేటట్టు ఆ సరసాలు, ఆ విరసాలు, ఆ పలుకులు, ఆ కులుకులు, ఆ కిలకిలల్లో నిశ్శబ్దవాహిని, ఆవాహిని లోని విహరస్ఫురద్రూపచిత్రాలు, ఆ కెవ్వున కేకలు, ఆ కళ్లకలకలల్లో కరిగి పోయేవి మామనస్సులు. ఇదంతా ఒకళ్ళ నొకళ్ళు చూచుకుంటూనే నేనూ రెప్పేసేవాణ్ణికాను, చిలుకలూ రెప్పేసేవికావు. చిత్రం!

శ్రీ మూర్తిబాబు


నాకూ విసుగులేదు. వాటికీ విసుగు లేదు.

౪

ఆ చెట్టుప్రక్కనే ఒక నుయ్యావున్నది. చెట్టుకొమ్మల్లో ఒకటి నూతిమీదికే వాలుంది. నేను లేచి నుంచోటం కనిపెట్టిఅవి—ఆ ఆటపేరేవిటో నేను చెప్పలేను, కాని ఆ చిలకలికి తెలుసును. నేను అడగలేదు, మాటలతోకూడా వాటి మనస్సులు నొచ్చుకొనేటట్టు చెయ్యడానికి నా హృదయం ఒప్పుకునేదికాదు. నుంచుంటే నాచేతి కందేదికొమ్మ. ఆ కొమ్మంటే వచ్చేవి చిలుకలు నా ముఖంవంక చూస్తూను. నేను చెయ్యందిచ్చేవాణ్ణి చేతిమీద వాలమని. అవెంత జాణలోకాని "ఉఊడ్" అన్నట్టు చంటిపిల్లలా తలత్రిప్పుతూ, గబగబా పైకివెళ్లిపోయేవి. చెయ్యి దింపేసేవాణ్ణి దీనంగా చూస్తూను. మళ్లా హాసం అంకురించేది వాటి ముఖంలో మళ్లా దిగొచ్చేవి కొమ్మచివరకి. మళ్లీ చెయ్యిచాపేసరికి, మళ్లా పైకిపోయేవి. ఆహా! ఎంత ప్రేమపరీక్ష అనుకునేవాణ్ణి, దీంట్లో కృతార్థుడైనవాడు చాలా అదృష్టవంతుడని అప్పుడు తెలిసింది. చివరకు నా దీనాననంచూచి అవే మనుకునేవో కిలకిల మంటూ నా చుట్టూ తిరిగేవి. అప్పుడైనా నాచేతిమీదో, నా భుజంమీదో వాలతాయని యెంతో మురిసిపోయేవాణ్ణి! అబ్బే!!

---


## అయఃకాంత ద్రావకం



ధాతువృద్ధికి సేవింపదగినది ద్రావకము ఇనుము. ఇనుము తిన్నవారికి నీరసము, ముసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. కావున దీనిని సేవించుటచే భీమబలము సిద్ధించును.

ద్రావక సేవనమువలన గలుగు గుణములు.

ఉష్ణముచే వెంట్రుకలు రాలుకుండ ఆగును, కాలుచేతులు, కండ్ణమంటలు పోవును, ముఖమునకు తేజస్సు నిచ్చును, వాతమును, ఉష్ణమును పోగొట్టును, కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పును పోగొట్టును ఆకలిని జీర్ణశక్తిని కలిగించును. సడలిన నరములకు సత్తువ జేయును. గుల్మము, గుండెనొప్పి కలవారు ఈ అయఃకాంత ద్రావకమును 8 రోజులు సేవించిననే జాలును. ధాతుపుష్టి లేని వారు 40 రోజులు సేవించిన జాలును.

(అర్ధ మండలం) 20 రోజులకు మందు 1-0-0.

(1 మండలం) 40 రోజులకు వచ్చుమందు 1-12-0.

ఆర్య బుక్ డిపో,

తిరువళ్ళిక్కేణి, మదరాసు.